# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 42 | విశాఖపట్నం | 12-11-2025 బుధవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 42 | VISAKHAPATNAM | 12-11-2025 WEDNESDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


## ఆలోచనతో రండి.. పారిశ్రామికవేత్తలు కండి..

# సీఎం చంద్రబాబు పిలుపు




**అమరావతి, పతాకం న్యూస్:** యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్‌ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామికవేత్తలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్‌ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు. టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ (తరువాయి 2వ పేజీలో)

## కారు ప్రమాదం..

# నలుగురు మృతి



**కృష్ణా జిల్లా, పతాకం న్యూస్:** కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందిన ఘటన మంగళవారం కృష్ణా జిల్లాలో జరిగింది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట సమీపంలో కారు అదుపు తప్పి జాతీయ రహదారిపై పైనుంచి సర్వీసు రోడ్డులోకి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడ, కుందేరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏసీబీకి చిక్కిన గ్రామ రెవెన్యూ అధికారి

## రూ.20వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ చుక్క సూర్యనారాయణ


**విజయవాడ, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా,11/11/2025. దేవరపల్లి మండలం, పెదనందిపల్లి గ్రామానికి చెందిన యస్. అమ్మతల్లినాయుడు బావకు చెందిన వ్యవసాయ భూమిని రెవిన్యూ రికార్డులలో మ్యుటేషన్ చేసి, ఈ-పాస్ బుక్ ఇచ్చినందుకు గాను అనకాపల్లి జిల్లా, దేవరపల్లి మండలం, యం. అలమంద గ్రామ సచివాలయంలో గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేయుచున్న చుక్క సూర్యనారాయణ సదరు యెస్. అమ్మతల్లి నాయుడు వద్దనుండి రూ. 20,000/-లంచంగా డిమాండు చేసినారు. అయితే సదరు యస్. అమ్మతల్లి నాయుడుకు ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక, సదరు గ్రామ రెవిన్యూ అధికారిపై విశాఖపట్నం ఎ.సి.బి అధికారులకు ఫిర్యాదు చేసినాడు. విశాఖపట్నం ఎ.సి.బి అధికారులు, అతని ఫిర్యాదును వారి ఆఫీసు క్రైం. నెం. 9/RCT-VSP/2025, అవినీతి నిరోధక (సవరణ) చట్టం-2018 సెక్షన్ 7 క్రింద కేసుగా నమోదు చేసి, సదరు గ్రామ రెవిన్యూ అధికారి, ఆ లంచం డబ్బులను, ఫిర్యాదు దారుడి వద్దనుండి ఈ రోజు అనగా తేది. 11.11.2025 నాడు తీసుకొంటుండగా, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అరెస్టు చేసినారు. అరెస్టు కాబడిన సదరు అధికారిని విశాఖపట్నంలోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో రేపు హాజరు పరచనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఏదైనా అవినీతి జరుగుచున్నట్లయితే, సదరు సమాచారాన్ని ఎవరైనా సంభందిత జిల్లా ఎ.సి.బి అధికారులకు కాని లేదా ఎ.సి.బి. టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఎ.సి.బి మొబైల్ నెం. 9440440057.complaints-acb@ap.gov.in తెలియపరచవచ్చు.



## సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ



**హైదరాబాద్, పతాకం న్యూస్:** ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ సీఐడీ సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో సిట్ అధికారులు విజయ్‌ను ప్రశ్నిస్తున్నారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విజయ్ దేవరకొండతో సహా పలువురు ప్రముఖులకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. ఇదివరకే పలువురిని విచారించిన సిట్ అధికారులు, విజయ్‌ను ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.




## బీమా రంగంపై కార్పొరేట్ పడగ

2లో



## అందెశ్రీ అంతిమయాత్ర పాడె మోసిన రేవంత్‌రెడ్డి

2లో

## ఢిల్లీ పేలుళ్ల వెనుక ఉన్న వారిని

# చట్టం ముందు నిలబెడతాం : మోడీ



**భూటాన్:** సోమవారం ఢిల్లీలో జరిగిన ఘోరమైన కారు పేలుడు వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామని మంగళవారం మోడీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మోడీ అన్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ భూటాన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన మాట్లాడుతూ.. 'ఈరోజు, ఇక్కడికి నేను చాలా బరువైన హృదయంతో వచ్చాను. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన దారుణ సంఘటన అందరినీ తీవ్ర బాధకు గురిచేసింది. బాధిత కుటుంబాల బాధ నేను అర్థం చేసుకోగలను. బాధిత కుటుంబాల పట్ల యావత్ దేశం నిలుస్తుంది. నిన్న రాత్రి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నేను సంప్రదించాను. దర్యాప్తు సంస్థలు ఈ కుట్రను ఛేదిస్తాయి. దీని వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టబోము. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతాము' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ పేలుడు ఘటనపై కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై చాలా వేగంగా, క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వదిలిపెట్టబోమన్నారు.




డాక్టర్ యడ్లపల్లి నారాయణమూర్తి 55 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న..
ఎంతోమందికి జీవితాలను ఇవ్వబోతున్న మా జీవితాలకు వెలుగులు నింపుతున్న వందలాది మంది
తలరాత రాయబోతున్న మా డాక్టర్ గారు ఆదర్శవంతమైన జీవితం గడపాలని..
ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ సుఖసంతోషాలతో
ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ..

మీ సైన్యం DNMS

## గిరిజనులకు ఉపాధి అవకాశాల కోసం మినీ పరిశ్రమల పార్కులు ఏర్పాటు: ఐటిడిఏ పీవో స్మరణ రాజ్



**గంగవరం, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం గంగవరం మండలం గంగవరం గ్రామంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎమ్మెస్ ఎం ఈ) డెవలప్మెంట్ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నుండి గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్కు శిలాపలక ఆవిష్కరణ పర్చువల్ ద్వారా నిర్వహించారు. అదేవిధంగా గంగవరం మండలం ఏటి పల్లి గ్రామంలోని మినీ పరిశ్రమల పార్కు శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు అచ్యుత బేబీ రాణి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గంగవరం మండలం ఏటిపల్లి గ్రామంలో మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ ద్వారా మినీ పరిశ్రమలు ఏర్పాటు చేయుట కొరకు సుమారు 20 ఎకరాల భూమిని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఏటి పల్లి గ్రామంలో మినీ పరిశ్రమలు ఏర్పాటు అయిన తర్వాత చాలామంది గిరిజన యువతి యువకులకు ఉపాధి కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ మినీ పరిశ్రమలు ఏర్పాటు కొరకు గిరిజన యువతి యువకులకు లీజు, అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేయుటకు తహసిల్దార్లు, ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మా గంగవరం మండలం ఏటి పల్లి గ్రామంలో మినీ పరిశ్రమల పార్క్ రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మా మండలంలో ఎక్కడికక్కడ తారు రోడ్లు వేయాలని, బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలన్నారు. జడ్పిటిసి సభ్యురాలు అచ్యుత బేబీ రాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగపరుచుకుని అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ జనరల్ డి. ఎన్. వి. రమణ,వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచులు సోడి మల్లికార్జున రావు దొర, కలుము అక్కమ్మ, సారపు కామరాజు,యంపిటిసి పండ ఆదినారాయణ,తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ స్వామి,ఎంపీడీవో లక్ష్మణ్, ఈవోపీఆర్డి నర్సింగరావు,ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్, సిడిపిఓ సుచరిత అనంత లక్ష్మి, స్థానిక నాయకులు పల్లాల వెంకటరెడ్డి, కొత్తపల్లి చిన్న నీలమ్మ, వీఆర్వోలు, మహిళ సంఘాలు, ఆశా వర్కర్లు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుడు ఘటనలో 12కి చేరిన మృతుల సంఖ్య

### అమిత్ షా హైలెవెల్ మీటింగ్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు ఈ దుర్ఘటన వల్ల మరణించినవారి సంఖ్య 12కు చేరుకుంది. మరోవైపు, ఈ భారీ పేలుడుపై చర్చించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఉన్నతస్థాయి భద్రతా సమావేశం జరిగింది. అలాగే పేలుడు వల్ల మరణించినవారికి సుప్రీంకోర్టు నివాళు లర్పించింది. దిల్లీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 12కి చేరింది. సోమవారం జరిగిన ఈ పేలుడులో 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు చనిపోయారు. దీంతో ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 12కి చేరుకుందని దిల్లీ పోలీసులు తెలిపారు. మరికొందరు క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.

## అందెశ్రీ అంతిమయాత్ర పాడె మోసిన రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, పతాకం న్యూస్:** ప్రముఖ కవి, రచయిత అందె శ్రీ అంతిమ యాత్ర మంగళవారం కొనసాగింది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఘట్ కేసర్ లో ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతున్న ఈ అంత్యక్రియల్లో సిఎం రేవంత్ పాల్గొని అందె శ్రీ పాడెను మోశారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అందె శ్రీ అమర్ రహే అంటూ రేవంత్ నినదించారు. దీనికి ముందుగా అందె శ్రీ అంతిమ యాత్ర తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్ కేసర్ లోని ఎన్ఎఫ్ సీ నగర్ కు వరకు జరిగింది. అభిమానులు, ప్రముఖులు, కళాకారులు కన్నీటి వీడ్కోలు పలికేందుకు భారీగా తరలివచ్చారు. 500 మంది కళాకారులు ఆటపాటలతో అందె శ్రీ అంతిమ యాత్రలోపాల్గొన్నారు. యాత్ర సాగుతున్నంతసేపు కళాకారులు ఆడిపాడారు. అమర్ రహే అందె శ్రీ అంటూ నినాదాలు చేశారు. ఈ అంతిమ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు

## చిరు వ్యాపారులపై దూసుకెళ్లిన మినీ లారీ..

# ముగ్గురు మృతి



**నెల్లూరు, పతాకం న్యూస్:** నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్ వేణుగోపాలస్వామి కాలేజ్ ఎదురుగా నేషనల్ హైవే పై మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో వస్తున్న మినీ లారీ అదుపుతప్పి చెట్ల కింద మొక్కజొన్న కంకులు అమ్ముకుంటున్న వ్యాపారస్తుల పైకి దూసుకెళ్లింది. దీంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని సమీపంలోని మెడికవర్ హాస్పిటల్ కి తరలించారు. అయితే చెన్నై నుండి కావలి వైపు వస్తున్న మినీ లారీ అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా లేదా అని పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా డ్రైవర్ మితిమీరిన వేగం కారణంగా పొట్టకూటి కోసం వచ్చిన అమాయకులైన నిరుపేద కుటుంబానికి చెందిన మొక్కజొన్న కంకులు అమ్ముకునే సామాన్యులు బలయ్యారు అని స్థానికులంతా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యూరియా కోసం రైతుల నిరీక్షణ



**మునగపాక, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా మునగపాక మండల కేంద్రం మునగపాకలో యూరియా కోసం రైతులు రోజంతా నిరీక్షించాల్సి వచ్చింది. 220 బస్తాల వరకు యూరియా రావడంతో స్థానిక సచివాలయం ఎదుట పెద్ద ఎత్తున రైతులు, మహిళలు బారులు తీరారు. కంప్యూటర్ మొరాయించడంతో రైతులకు యూరియా పంపిణీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. సుమారు 200 మంది రైతులు యూరియా కోసం క్యూ లైన్‌లో నిలబడగా, సాయంత్రానికి 100 మందికి మాత్రమే అందింది. మిగిలిన వారు సాయంత్రం వరకు వేచి చూచి వెనుదిరిగి వెళ్లిపోయారు. మంగళవారం మిగతా యూరియాను అందిస్తామని సచివాలయ అధికారులు తెలిపారు.

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## కాప్-30 పయనం ఎటు?

బ్రెజిల్‌లోని బెలెం నగరంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ వాతావరణ సదస్సు (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ -కాప్ 30) ప్రారంభం కానుంది. గత దశాబ్ద కాలంగా పర్యావరణ పరిరక్షణ కోసం తక్షణ చర్యలు అవసరమని మాటలు మాత్ర మే చెబుతూ అడుగు ముందుకు వేయని దేశాల వైఖరిలో ఈ సారైనా మార్పు వస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఐక్యరాజ్యసమితి 'ఆచరణ' (ఇంప్లిమెంటేషన్) సదస్సుగా తాజా సదస్సును పేర్కొంటుండటం 30వ కాప్ ప్రాధాన్యతను పెంచింది. అంతేకాదు. వాతావరణ చర్చల్లో అత్యంత కీలకంగా భావించే 1992 నాటి ఎర్త్ సమ్మిట్ ఒకప్పటి బ్రెజిల్ రాజధాని నగరమైన రియో డిజనీరోలో జరిగింది. ఆ సమావేశంలోనే ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (యుఎన్‌ఎఫ్‌సిసిసి) ఏర్పాటైంది. ఆ తరువాత బ్రెజిల్‌లో జరుగుతున్న వాతావరణ సదస్సు ఇదే కావడం గమనార్హం. అదికూడా భూగోళానికి ఊపిరితిత్తులుగా భావించే అమెజాన్ అడవులకు అత్యంత సమీపంలోని బెలెం నగరంలో జరుగుతుండటం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. పెరుగుతున్న భూతాపం కారణంగా అమెజాన్ అడవులు పెద్దఎత్తున నష్టపోతున్న సంగతి తెలిసిందే. గత ఏడాది బాకులో జరిగిన 29వ వాతావరణ సదస్సు తీవ్ర నిరాశను మిగిల్చిన నేపధ్యంలో అమెజాన్ గేట్‌వే నగరమైన బెలెంలో తాజాగా జరుగుతున్న సమావేశంలో వివిధ దేశాలు కొంత మేరకు ఉదారంగా వ్యవహరించే అవకాశం ఉందన్న ఆశాభావం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వేత్తలలో వ్యక్తమవుతోంది. సమావేశాలు ముగిసి, తుది నిర్ణయాలు వెలువడితే కానీ ఈ ఆశలలో వాస్తవాలు ఎంతో తేలవు! బాకులో అంగీకరించబడిన వాతావరణ ఆర్థిక లక్ష్యాన్ని (క్లైమేట్ ఫైనాన్స్) ఆచరణలోకి తీసుకరావడంతో పాటు అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండ్ చేసిన మొత్తాన్ని సాధించడం ఈ సదస్సు ముందు ఉన్న ప్రధాన కర్తవ్యం. ప్రారంభం కాకముందు కాప్ 30కి ప్రాముఖ్యత లభించడానికి మరో కారణం కూడా ఉంది. ఈ సదస్సులో ప్రతి సభ్య దేశం తన కొత్త వాతావరణ లక్ష్యాలను (నేషనల్లీ డిటర్‌మైన్డ్ కంట్రిబ్యూషన్స్-ఎన్‌డిసి) ప్రకటించనుంది. 2026వ సంవత్సరం నుండి 2035 సంవత్సరంలోగా ఆ లక్ష్యాలను సాధించడానికి ఆ దేశాలు ఈ సదస్సులో ప్రతిన పూనుతాయి. యుఎన్‌ఎఫ్‌సిసి ఇప్పటికే విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం 65 దేశాలు ఇప్పటికే కొత్త ఎన్‌డిసిలను ప్రకటించాయి, వీటిలో 13 అభివృద్ధి చెందిన దేశాలు, 52 అభివృద్ధి చెందుతున్న దేశాలు ఉన్నట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు. 2019 నాటి స్థాయిలో పోలిస్తే బేషరతు చర్యల ద్వారా 17శాతానికి, షరతులతో కూడిన లక్ష్యాలను కూడా చేరిస్తే 24 శాతానికి కాలుష్య కారక ఉద్గారాలను తగ్గిస్తామని వివిధ దేశాలు పేర్కొన్నాయి. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అభివృద్ధి చెందిన దేశాలు దేశీయ ఉద్గార తగ్గింపులు, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు గురించి మాట్లాడు తుండగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలనుండి ఆర్థిక సాయం లేకండా తాము ఏమీ చేయలేమని ఆ దేశాలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్‌డిసిలు ప్రకటించిన అభివృద్ధి చెందుతున్న దేశాలు అందజేసిన నివేదికల ప్రకారం కొత్త వాతావరణ లక్ష్యాలను సాధించడానికి 1.2 ట్రిలియన్ డాలర్లు (సుమారు 100 లక్షల కోట్ల రూపాయలు) అవసరమవుతాయని, ఆ మొత్తాన్ని అభివృద్ధి చెందిన దేశాలు అందించాలని కోరాయి. వీటిలో 20 దేశాలు వాతావరణ విపత్తుల నుండి రక్షణ చర్యల కోసం 533 బిలియన్ డాలర్లు అవసరమౌతాయని అంచనా వేశాయి. కాప్ 28 (దుబారు)లో స్వీకరించిన లక్ష్యాల ప్రకారం 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలి, బొగ్గు వినియోగాన్ని తగ్గించాలి, మీథేన్ ఉద్గారాలను నియంత్రిం చాలి అని నిర్ణయించారు. కానీ, ఆచరణ మాత్రం చాలా నెమ్మదిగా ఉంది. 2030 నాటికి 11,583 గిగావాట్ల పునరు త్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా ప్రస్తుతమున్న పద్ధతుల్లో సాగితే కేవలం 9,530 గిగావాట్లను మాత్రమే అందుకోగలమని అంచనా వేస్తున్నారు. కొంత మేరకు బొగ్గు వినియోగాన్ని తగ్గించినా, అది చాలదు. మీథేన్ ఉద్గారాలు 2010 -2024 మధ్య పెరుగుతూనే ఉన్నాయి. రోడ్డు రవాణా ఉద్గారాలు తగ్గినా కొంత తగ్గినా ఇంకా చాలా సాధించాల్సిఉంది.

# 'డ్రగ్స్ వద్దు బ్రో' పేరుతో అవగాహన కార్యక్రమం




**చింతపల్లి, పతాకం న్యూస్:** ఈగల్ చీఫ్ ఐజిపి ఆకే రవికృష్ణ, ఎస్పి మరియు ఈగల్ ఎస్పీ కె నాగేష్ బాబు ఆదే శాల మేరకు, చింతపల్లి ఈగల్ టీమ్ మరియు వాసవ్య మహిళ మండలి సంయుక్తంగా డ్రగ్స్ వద్దు బ్రో" పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అమరావతి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రభుత్వ గిరిజన సమక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల చింతపల్లి లలో చేపట్టారు. కార్యక్రమంలో ఈగల్ టీమ్ సభ్యులు విద్యా ర్థులకు డ్రగ్స్ వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. యువత మాదకద్రవ్యాల ప్రభా వానికి లోనుకాకుండా ఉండేందుకు జాగ్రత్తలు, నియ మాలను తెలియజేశారు. ఎన్ డి పి ఎస చట్టం ప్రకారం డ్రగ్స్ సంబంధిత నేరాలు, శిక్షలను వివరించారు. విద్యా ర్థులు కలసి "ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972" ను పలి కించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ కార్యక్రమాల ఉద్దేశ్యాలు వివరించారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల చేత "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదాన్ని గళమెత్తి పలికించారు. వాసవ్య మహిళ మండలి వారు బాల్యవివాహాల నివారణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఆర్ ఐ నారాయ ణరావు, సిబ్బంది, వాసవ్య మహిళ మండలి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుబ్బారావు, సిబ్బంది, కాలేజీ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీతాలు లేక ఆకలితో అలమటిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు



**దేవరాపల్లి, పతాకం న్యూస్:** జీతాలు సకాలంలో పంచాయితీ అధికారులు ఇవ్వటం లేదు అని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు.దేవరాపల్లి మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులుకు 8 నెలల నుండి జీతాలు ఇవ్వకపోవటం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిరోజు ఉదయం 3 గంటల నుండి గ్రామం అంతా తిరిగి చెత్తా చెదారాన్ని సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నటువంటి కార్మికులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరమని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కోరుపోలు శ్రీను అన్నారు. ఒక్క నెల జీతాలు ఆలస్యం అయితేనే రోడ్డు ఎక్కే ఉద్యమ బాట పడతారు అదికూడా లేకుండా ఉద్యోగ సంఘాలు,నాయకులు ఉన్నారని, అటువంటిది 8 నెలలుగా జీతాలు అందకపోయిన ఆర్థిక ఇబ్బందులు భరిస్తూ వారు పనిచేస్తున్నారని. వీళ్ళందరూ దళితు కులస్తుల అవడం వలన,వీళ్ళు ఏమి బయట మాట్లాడలేరని, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని, వెంటనే వీరి యొక్క జీతాలను విడుదల చేయాలని దేవరాపల్లి ఎంపీడీవో ను కోరారు ఈనెల ఆఖరికి జీతాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు ఇవ్వని ఎడల ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాల అన్నింటినీ కలుపుకొని ఎంపీడీవో ఆఫీస్ ముట్టడిస్తామని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను మీడియాతో తెలిపారు

## చెక్కరాయి బంధ గ్రామానికి బీటీ రోడ్డు పనుల శంకుస్థాపన



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీ పరిధిలోని చెక్కరాయి బంధ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు నూతిబంద రోడ్డు నుండి చెక్కరాయి బంధ గ్రామం వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో రూ.1 కోటి 90 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు పనులు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చింతపల్లి మండల ఐటిడిపి అధ్యక్షుడు మహేంద్రబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిముడు లక్ష్మయ్య, లమ్మసింగి సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక పిసా కమిటీ ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పీసా కన్వీనర్ సరమండ నాగరాజు గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, గ్రామ అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లతో సహా మౌలిక వసతుల విస్తరణకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన గృహాలకు అప్లికేషన్ దాఖలు చేయండి



**చింతపల్లి, పతాకం న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్తపాలెం పంచాయతీ ససివాలయం వన్ లో జరిగిన హౌసింగ్ శాఖ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన చింతపల్లి టిడిపి మండల అధ్యక్షుడుకి లో పూర్ణచందర్ ఆయన మాట్లాడుతూ గృహాలు లేని లబ్ధిదారులు హౌసింగ్ శాఖ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నూతన గృహాలకు అప్లికేషన్ దాఖలు చేయొచ్చనిఆయనప్రజలకుపిలుపునిచ్చారు ఎస్టి జనరల్ కోటాలో అందరూ నూతన గృహాల కొరకు అప్లికేషన్ పెట్టుకోవచ్చని నవంబర్ 30 వరకు అవకాశం ఉన్నదని ఆయన తెలియజేశారు ఈ సదా అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, సచివాలయం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య విద్య పేదలకు దూరం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరుకు, పతాకం న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమన్నీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు హుకుంపేట మండల కేంద్రం పరిధి లోని హుకుంపేట గ్రామం, శతకం పట్టు వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం హాజర య్యారు.ఈ సందర్భంగా అతిథులుగా అరకు పార్లమెంట్ ఎంపీ గుమ్మా తనూజరాణి, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలికులు ఏటివాక సత్యారావు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ పాల్గొన్నారు.ప్రైవేటీకరణ వల్ల పేదలకు వైద్యం దూరమవుతుంది అన్నారు.ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యం ఆధారంగా వైద్య విద్యను అభ్యసించాలని ఆశతో ఉంటారని, కానీ ప్రైవేటీకరణ వల్ల వారు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం ఏజెన్సీ ప్రాంతం నుంచి సుమారు 125 కిలోమీటర్లు ప్రయాణించి విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రికి తరలించే సందర్భాల్లో అనేకమంది గర్భిణీ స్త్రీలు మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా ఏకపక్షంగా తమకు కావలసిన వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రైవేటీకరణ చేయాలని చూడడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. వైద్యంతోపాటు వైద్య విద్యను పేదలకు భారం చేయాలనే ప్రభుత్వ సిద్ధాంతమని విమర్శ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్ కుమార్,వైస్ ఎంపీపీ గంజాయి సుశీల,హుకుంపేట సర్పంచ్ సమీడి వెంకట పూర్ణిమ్మ,వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ ,అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు,మండల మాజీ ఎంపీపీ బత్తిరి రవి ప్రసాద్,వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి నాగభూషణ్,అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, ,వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు గండేరు చినసత్యం,కొంతిలి సర్పంచ్ రేగం రమేష్ సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థకు చేరిన రోడ్డు.. గ్రామ ప్రజల ఆందోళన



**జీకే వీధ్ది, పతాకం న్యూస్:**అల్లూరి జిల్లా జీ.కె వీధి మండలం తిములబంధ, కుంకుంపూడి, సీపురుగొంది,ఎర్రగెడ్డ, అగ్రహారం,వాడమామిడి మారుమూల మన్యం ఆదివాసీ గిరిజన గ్రామల నుంచి గిరిజన ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవడానికి సుమారుగా 10 కిలో మీటర్లు దూరం గల రోడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. మండల కేంద్రానికి నిత్యావసర సరుకులకు గాని, గర్భిణీ స్త్రీలను హాస్పటల్లో డెలివరీ కేసులో తరలించడానికి గాని, కనీసం అంబులెన్సు వచ్చే పరిస్థితి కూడా లేదని జనసేన పార్టీ నాయకులు గుంట కోటి, గెమ్మెలి నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్కడ ఏ ప్రాంతానికైన రోడ్లు దుస్థితి బాగోలేనప్పటికి ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని అన్నారు. ఈ రోడ్డు నుంచి వందలాది మంది రాకపోకలు చేస్తారని సంబంధించిన అధికారులు ఈ రోడ్డు నిర్మాణం చేయాలని మా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి గెమ్మెల చిన్నారావు, కొర్ర సీత రామ్, కాకురి సుబ్బారావు, గెమ్మెల దాసు,కాకురి వాస్,కొర్ర దాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై పోరాటం ఆగదు



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా తాజంగి,అంజలి శనివారం పంచాయితీలలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించిన వైసిపి నాయకులు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి, పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు చింతపల్లి మండలం,తాజంగి పంచాయితీ,అంజలు శనివారం పంచాయితిలలో ఎంపిపి కోరాబు అనుషాదేవి,జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎస్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్వైసిపి మండల అధ్యక్షులు పాంగి గణబాబు ఆద్వర్యం లో కోటి సంతకాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు వానగల బెన్ని బాబు, వైస్ ఎంపీపీ గోపి నాయక్ శారద, సాగిన వెంగళరావు,తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరీ,తాజంగి వైస్ సర్పంచ్ గెమ్మెల రవి, కిటుముల సర్పంచ్ గెమ్మెల రమణమ్మ, కిటుముల వైస్ సర్పంచ్ సుల్ల అప్పారావు, ఎంపీటీసీ వనము పోతురాజు, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ విజయలక్ష్మి, గొందిపాకల ఎంపీటీసీ టి మోహన్ రావు, పిసా కమిటీ ఉపాధ్యక్షులు గేమ్మలి కొండబాబు,కే సదా శివ, మాత్యకొండ, బాబురావు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు లోచల వరప్రసాద్, పాడేరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు లకే సాగర్, చింతపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షులు పసుపులేటి వీరన్న పడాల్, చింతపల్లి మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు పసుపులేటి యోషేప్ సీనియర్ నాయకులులిమాజీ సర్పంచ్ కె బెన్నలింగంకావర్ల రామారావు. సోమిలి అప్పారావు, మర్రి ప్రవీణ్ ఎల్ కళ్యాణం, జె బాబురావు, కించె సతీష్, మరియు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## రెండేళ్ల కాలానికి జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు కోసం మీడియా రిలేషన్స్ పోర్టల్



**అమరావతి, పతాకం న్యూస్:** వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2026-27 సంవత్సరాలకు అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి నూతనంగా ఏర్పాటు చేసిన మీడియా రిలేషన్స్ పోర్టల్‌ను సచివాలయంలో సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం ప్రారంభించారు. గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈ నెల 30తో ముగియనున్న నేపథ్యంలో నూతన అక్రిడిటేషన్లు జారీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐఅండ్‌పిఆర్ కమిషనరు విశ్వనాథ్ పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్‌కు అర్హులైన మీడియా ప్రతినిధులందరూ ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ పోర్టల్‌లో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం విడుదల చేస్తామన్నారు.

## 'డుంబ్రిగుడ'లో అంగన్‌వాడీ కార్యకర్తలకు గంజాయి, చైల్డ్ మ్యారేజ్‌పై అవగాహన సదస్సు



**డుంబ్రిగుడ, పతాకం న్యూస్ :** డుంబ్రిగుడ మండలంలోని ఐసీడీఎస్ ఆఫీస్‌లో ఈ రోజు అంగన్‌వాడీ కార్యకర్తలకు గంజాయి సాగు, వినియోగం మరియు దాని పరిణామాలు, చిన్న వయసులో పెళ్లి (చైల్డ్ మ్యారేజ్)పై చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.డుంబ్రిగుడ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ధర్మ, ఐసీడీఎస్ ఆఫీసర్ ఎస్తేర్ రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గంజాయి సాగు, వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక ఇబ్బందులు, చట్టపరమైన శిక్షలుబీ చైల్డ్ మ్యారేజ్ నిరోధక చట్టం (ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, 2006) ప్రకారం 18 ఏళ్ల లోపు అమ్మాయిలు, 21 ఏళ్ల లోపు అబ్బాయిల వివాహాలు నేరంగా పరిగణించబడటం, దాని శిక్షలు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ఈ సదస్సు ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఈ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి, నివారణలో భాగస్వామ్యం అవుతారని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గర్భిణీలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన కార్యక్రమం



**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు గర్భిణీలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన కార్యక్రమం ద్వారా, గర్భిణీ స్త్రీలకు ప్రస్తుత సంరక్షణను అందించేందుకు ఉద్దేశించబడినదని డాక్టర్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమం ప్రతినెల తొమ్మిదవ, మరియు పదో తేదీన జరుగుతుంది అని,గర్భిణి స్త్రీలు అందరికీ సేవలు ఉచితంగా అందుబాటులో మనకు దగ్గర లొ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్నయి అని అన్నారు.అలాగే ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ, తగిన సౌకర్యాలు, సమగ్రమైన ఉచిత ప్రసవానికి ముందు సంరక్షణను అందించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ ఇది ఆరోగ్య కేంద్రాలలో గర్భం దాల్చిన రెండవ మూడవ త్రైమాసికంలో మహిళలకు (పీ.ఎం.ఎస్.ఎం.ఏ) కనీస ప్రస్తుత సంరక్షణ ఇస్తుంది, అలాగే గర్భిణీ స్త్రీలకు పోషకాహారం తీసుకొని గర్భిణీ సమయంలో అధిక రక్తం పోకుండా,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలకు ఏ ఆహారం తీసుకుంటే రక్తం అధికంగా ఉంటుందో హాస్పిటల్ కౌన్సిలర్ వివరించారు. ఈ కార్యక్రమం లొ చుట్టుపక్కల నుంచి వచ్చిన 72 మంది గర్భిణీలకు రక్తహీనతను గుర్తించి వారికి పరీక్షలు చేసి అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరిగింది అని డాక్టర్ ప్రసన్న దేవి అన్నారు.ఈ కార్యక్రమంలొ హెడ్ సిస్టర్ నాగమణి మరియు సునీత ఊహ, దేవుడు, విజయ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణపు పనులు ప్రారంభం

**గాజువాక, పతాకం న్యూస్:.** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 87వ వార్డులో నిర్మాణం జరుగుతున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సిదార్థ నగర్ కి ఆనుకొని ఆనుకొని ఉన్న నాలుగు ఎకరాల యాభై సెంట్ల స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులను ప్రారంభించుటకు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ గ్రౌండ్ లో మార్కింగ్ చేయడం జరిగిందని, పనులను త్వరగా పూర్తి చేయాలని, చేస్తున్న పనిలో నాణ్యత తగ్గకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు,కాండ్రేగుల శ్రీనివాసనాయుడు, పావాడ రమణమూర్తి,డీవీ. సూరిబాబు, బొడ్డా సన్యాసిరావు,గండేపల్లి రాము, జాన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ అసెంబ్లీ కి ఎన్నికైన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



**అడ్డతీగెల, పతాకం న్యూస్:** భారత రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. అడ్డతీగల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోడల్ అసెంబ్లీకి వెళ్లే విద్యార్థినికి ం సన్మాన సభను ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆమెకు పాఠశాల యాజమాన్యం స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ ఏటా రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న అమరావతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.దానికి గాను ప్రతీ నియోజకవర్గం నుండి ఒకరికి అనగా ప్రతీ పాఠశాలలో ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం లపై అవగహన కొరకు విద్యార్థుల కు పోటీ పరీక్షలు నిర్వహించడం వారిలో నియోజకవర్గం వ్యాప్తంగా ఒకరికి ఎంపిక చేయడం జరుగుతుంది.వారిని అసెంబ్లీలో ఎలాంటి కార్యక్రమాలు జరుగుతాయి, ఎలా జరుగుతాయి అనే విషయాలు దగ్గరుండి చూసే అవకాశం,అసెంబ్లీలో మాట్లాడే అవకాశం నవంబర్ 26న అమరావతి లో ఉంటుందన్నారు. దానికి గాను అడ్డతీగల జిల్లా పరిషత్ పాఠశాల నుండి 10 వ తరగతి విద్యార్థిని జగత సాయి రమ్య ఎంపిక కావటం గర్వకారణం అన్నారు. ఇలాంటి అదృష్టం కొందరికే దక్కుతుంది అని అలాంటి అవకాశం దక్కించుకున్న విద్యార్థిని ఆమె శాలువా కప్పి సన్మానం చేసి మంచిగా చదువుకోవాలని సూచించారు. ఆమె తల్లిదండ్రులను అభినందించారు. అసెంబ్లీలో ఎలా ఉంటుందో ఎలా వ్యవహ రించాలో ఆమెకు తెలిపారు. అలాగే విద్యార్థులు అందరిపై ప్రత్యేక దృష్టిపెట్టి మంచిగా విద్యబుద్ధులు చెప్పాలని యాజమాన్యంకి సూచించారు. ప్రస్తుత పదో తరగతి లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట పాఠశాల విద్యాకమిటి చైర్మన్లు తీగల ఇందిరమ్మ, స్టూడియో రాజు, మండల విద్యాశాఖాధికారి పచ్చుకూరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ షేక్ కరిముల్లా, ఎంపీడీఓ కుమార్, ఇంచార్జి ఎ టి డబ్యూ వో సమర్థ కృష్ణ,వ్యాయామోపా ధ్యాయురాలు మామిడి నాగమణి, సి ఆర్ పి లు కె. రవికుమార్, బి. వెంకట రమణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, తెదేపా మండలం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకట రమణారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ బలువు సత్యవతి, మాజీ మండలం పార్టీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, జి. ఏసుబాబు, మాజీ ఎంపీటీసీ పుడిగి ఆదిలక్ష్మి, బీరా బాలయోగి, జుజ్జువరపు శ్రీనివాస చౌదరి, వంక సతీష్, జనసేన నాయకులు పొడుగు సాయి, తాటికొండ రాజేంద్ర, జయరాం, దుప్పటి రాజశేఖర చౌదరి, ఆడారి నాగబాబు, వడ్డి రాంబాబు, చెక్కా అబ్బులు, బఠాణి వరలక్ష్మి, బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు కురుసం రాజుబాబు, చెక్కా వీరలక్ష్మి,గొర్లె నిశాంత్, బాబీ,ఎర్రంశెట్టి రత్నకుమారి,గొర్లె సాగర్, కింతాడ నానిబాబు, సాకేటి రాజా, తొట్ట ప్రసాద్, జారగెడ్డ మాణిక్యాలరావు, అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుడో టోర్నమెంట్‌లో ఏబీఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**పరవాడ, పతాకం న్యూస్:**ఏబీఎస్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన కూడో క్రీడకు ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 16వ జాతీయ కుడో టోర్నమెంట్ 2025 - 2026 గుజరాత్ రాష్ట్రంలో సూరత్ లో 24 అక్టోబర్ నుంచి 30 వరకు జరిగిన కూడో పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని తిప్పల షణ్ముఖ (7వ తరగతి) అండర్ 12 విభాగంలో బంగారు పతకం, తిప్పల తనుజాశ్రీ (10వ తరగతి) అండర్ 15 విభాగంలో కాంస్య పథకము సాధించారు. పాఠశాల జరిగిన అభినంద సభలో వ్యవస్థాపకులు పీఎం కొండయ్య , ప్రిన్సిపాల్ పద్మజా దీపక్, డైరెక్టర్ దీపక్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ .ఆర్ ఎస్ ఈశ్వరరావు, పాఠశాల సిబ్బంది విద్యార్థుల విజయంపై అభినందనలు తెలియజేశారు.

## చిత్తూరు జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు



**చిత్తూరు, పతాకం న్యూస్:** ఢిల్లీ నగరంలో మంగళవారం జరిగిన దాడుల నేపథ్యంలో చిత్తూరు జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా అంతటా అన్ని ముఖ్యమైన రహదారులు, చెక్‌పోస్టులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, పట్టణ ప్రవేశ ద్వారాల వద్ద విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా పోలీసులు ప్రతి వాహనాన్ని సవివరంగా తనిఖీ చేసి, వాహన యజమానుల గుర్తింపు పత్రాలు, లగేజీ, నంబర్ ప్లేట్ వివరాలు వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దఅష్టి సారిస్తున్నారు. ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బఅందాలతో రైల్వే స్టేషన్ నందు, ప్రతి వాహనంలో లగేజీ, డిక్కీ భాగాలను స్కానింగ్ పరికరాల సాయంతో తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు, ఆర్‌టిసి బస్సులు, ఆటోలు, ట్రావెల్స్ వాహనాల పై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోంది. పోలీసులు రాత్రివేళల్లో హైవే లపై పహారా బలోపేతం చేసి, ప్రతి వాహనం రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఎఎన్‌పిఆర్ కెమెరాల ద్వారా కూడా పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న లాడ్జీలు, హెూటళ్లలో సైతం పోలీసులు సవివరంగా తనిఖీ చేసి, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వివరాలను పరిశీలించడం జరుగుతోంది. ప్రజలు ఎవరైనా తమ పరిసరాలలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు, డయల్ 112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005 కు సమాచారం అందించాలని చిత్తూరు జిల్లా పోలీసులు మనవి చేశారు.

## అక్రమ కట్టడాల అడ్డుకట్ట ఎక్కడ?

### గిరిజన సంఘాల ఆందోళన



**అడ్డతీగల, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండల కేంద్రంలో అక్రమ కట్టడాలు మళ్లీ పెరగడం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ స్థలాలు, ప్రధాన రహదారుల పక్కన రాత్రి వేళల్లో గుప్తంగా వెలుస్తున్న ఈ కట్టడాలు అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.ఒకపక్క అధికారులు అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పి ప్రచారం చేస్తుండగా, మరోవైపు అదే ప్రాంతాల్లో తిరిగి కొత్త షాపులు, గుడిసెలు వెలుస్తుండటం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ముఖ్యంగా ఇటీవల తొలగించిన ఒక షాపు రాత్రికి రాత్రే తిరిగి అదే ప్రదేశంలో వెలవడటం, అది కూడా ప్రధాన రహదారికి అతి సమీపంలో ఉండటం స్థానికులు "అధికారులకు తెలియకపోవడం ఎలా? అని ప్రశ్నించేలా చేస్తోంది. గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు సాగించడం కేవలం చట్ట విరుద్ధమే కాదు, ప్రజా రవాణా, రహదారి భద్రతకు కూడా ముప్పు కలిగిస్తోంది. అధికారులు అక్రమ నిర్మాణాలను ఒకసారి తొలగించి వదిలేస్తే, మరుసటి రోజే అవి తిరిగి పునరుద్ధరించబడుతున్నాయి. ఇది నిర్లక్ష్యం కాదు, నిరుద్యోగతకు మారుపేరు అని తీవ్రంగా విమర్శించారు.

మండల కేంద్రమైన అడ్డతీగలలో రహదారి పక్కన ప్రభుత్వ భూములపై ఈ అక్రమ కట్టడాలు నిరంతరం కొనసాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుండగా, ప్రజా ప్రదేశాలు క్రమంగా ప్రైవేటు హస్తాల్లోకి జారిపోతున్నాయి.స్థానిక ప్రజలు మరియు గిరిజన సంఘాలు కలసి ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, తిరిగి అక్రమంగా వెలిసిన ఈ షాపులను తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ బలపరచాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమి ప్రజలది ప్రైవేట్ మాఫియాలది కాదు అనే నినాదంతో గిరిజన సంఘాలు సమీప రోజుల్లో నిరసన కార్యక్రమం చేపట్టే అవకాశముందని సమాచారం.

# క్లాప్ కాంట్రాక్టర్‌పై కొరడా

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహనాల కాంట్రాక్టర్‌ను లోడర్లకు వేతనాలు ఇచ్చే బాధ్యత నుంచి తప్పించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ నిర్ణయించారు. వాహనాలకు చెత్తను లోడు చేసేందుకు తక్కువ మందిని పనిలో పెట్టుకుని, ఎక్కువ మందిని చూపిస్తూ జీవీఎంసీ నుంచి భారీగా దోపిడీకి పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. లోడర్లకు ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వేతనాలు అందజేయాలని ఆదేశిస్తూ ప్రజారోగ్య విభాగం అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. క్లాప్ వాహనాల ద్వారా ఇంటింటికీ చెత్తసేకరణ సరిగా జరగడం లేదని, తక్కువ మందిని పనిలో పెట్టుకుని పూర్తిస్థాయిలో చేస్తున్నట్టు చూపిస్తున్నారు. దీనిపై కమిషనర్ కేతన్‌గార్గ్ విచారణ జరిపించగా...చాలా వార్డుల పరిధిలో క్లాప్ వాహనాలు సరిగా చెత్తసేకరణ చేయడం లేదని, రికార్డుల్లో చూపించిన సిబ్బందిలో 20 శాతం మంది మాత్రమే క్షేత్రస్థాయిలో ఉంటున్నారని నిర్ధారణ అయింది. జీవీఎంసీ పరిధిలో 600కిపైగా లోడర్లు ఉండాలి. ఒక్కో క్లాప్ వాహనం వెనుక ఒకరు వెళ్లి ఇంటి నుంచి చెత్తను తీసుకుని వాహనంలో వేయాలి. ఇందుకోసం లోడర్‌కు రోజుకు రూ.450 చొప్పున కాంట్రాక్టర్ ద్వారా జీవీఎంసీ చెల్లిస్తోంది. అయితే జీవీఎంసీ పరిధిలో 200కి మంచి లోడర్లు పనిచేయడం లేదని ప్రజారోగ్యశాఖ అధికారులకు తెలిసినా ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తూ వచ్చారు. దీంతో కాంట్రాక్టర్ దోపిడీకి అడ్డులేకుండా పోయింది. ఇదిలావుండగా 22వ వార్డు



పరిధిలో ఏడుగురు లోడర్లు పనిచేయాల్సి ఉండగా, ఇద్దరితోనే పనిచేయిస్తూ, ఏడుగురి పేరిట 18 నెలలపాటు బిల్లు డ్రా చేసినట్టు ఆ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పూర్తి ఆధారాలను అందజేశారు. వీటన్నింటినీ పరిశీలించిన కమిషనర్ లోడర్లకు వేతనాలు ఇచ్చే బాధ్యత నుంచి క్లాప్ కాంట్రాక్టర్‌ను పక్కనపెట్టారు. ఆ బాధ్యతను ఒక్కో జోన్‌లో ఒక్కో ఎస్‌ఎల్‌ఎఫ్‌కు అప్పగించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా ఇకపై జీవీఎంసీలో ఎలాంటి టెండర్‌లో కూడా క్లాప్ కాంట్రాక్టు సంస్థ (శ్రీదుర్గా కన్సల్టెన్సీ సర్వీసెస్) పాల్గొనడానికి అర్హత లేకుండా బ్లాక్ లిస్ట్‌లో చేర్చారు. మరోవైపు క్లాప్ వాహనాల పనితీరుపై కూడా తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయి.

వాహనాలు తమకు కేటాయించిన ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లడం లేదని, ఒక ట్రిప్పు తిరిగితే మూడు ట్రిప్పులు వేసినట్టు చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను రోడ్లపైకి తెచ్చిపడేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కూడా కమిషనర్ దృష్టిపెట్టారని, త్వరలో క్లాప్ వాహనాల విషయంలో కూడా సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు

## ప్రాణాలను హరించేలా రోడ్లా?

### ఎన్‌హెచ్‌ఎఐ, కేంద్రం వివరణ ఇవ్వాలన్న సుప్రీం



**ఏలూరు, పతాకం న్యూస్:** హైవేలపై జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారిపై, ఆ ప్రమాదాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రహదారులు అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకోవడంపై వివరణ ఇవ్వాలని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఎఐ)ను, కేంద్రాన్ని ఆదేశించింది. "కేవలం రెండు రోజుల్లో రెండు భయంకరమైన ప్రమాదాలు, దాదాపు 40మంది మరణించారు. వీరిలో పిల్లలే ఎక్కువమంది." అని జస్టిస్ జెకె మహేశ్వరి వ్యాఖ్యానించారు. బెంచ్‌లో జస్టిస్ విజరు బిష్ణోరు వున్నారు. రాజస్థాన్‌లోని ఫలోదిలో ఈ నెల 2న హైవే ప్రమాదంలో 15మంది మరణించారు. ఈ ప్రమాదాన్ని తనకు తానుగా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆ మరుసటి రోజునే హైదరాబాద్ - బీజాపూర్ హైవేపై లారీ, బస్సు ఢకొనడంతో మూడు మాసాల పసిపాపతోసహా 19మంది మరణించారు. 163వ నెంబరు హైవేపై గల గుంటలో బస్సు పడకుండా తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రెండు ప్రమాదాల వెనుక గల కారణాలను మీడియా వార్తలు స్పష్టంగానే ఇచ్చాయని జస్టిస్ మహేశ్వరి తెలిపారు. క్రమం తప్పకుండా టోల్ ఫీజులు చెల్లిస్తూనే వున్నా హైవేల పరిస్థితి అస్సలేమాత్రం బాగోలేదని తెలుస్తోందన్నారు. పైగా సేద తీరేందుకు నిర్దేశించిన ప్రాంతాలు కాదని స్పష్టంగా పేర్కొన్నా, హైవేల పొడవునా అక్రమంగా కాఫీ, టీలతోపాటూ తినే హెూటళ్లు కూడా పెరిగిపోతున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఫలితంగా, రోడ్లపై తిరిగే వాహనాలు, హైవేల పక్కన నిలిపివుంచిన ట్రక్కులు లేదా ఇతర వాహనాలను గుర్తించలేకపోతున్నాయని జస్టిస్ మహేశ్వరి పేర్కొన్నారు. ఆ రెండు హైవేల పరిస్థితిపై నివేదికను అందజేయాల్సిందిగా రహదారుల మంత్రిత్వ శాఖకు, ఎన్‌హెచ్‌ఎఐకి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ రెండు హైవేల పొడవునా నోటిఫై చేయని ప్రాంతాలను ఆక్రమించి అక్రమంగా ఏర్పాటుచేసిన దాబాలు లేదా ఈటరీల సంఖ్య, వివరాలు అందజేయాల్సిందిగా ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, ఎన్‌హెచ్‌ఎఐని ఆదేశించింది. ఈ రెండు హైవేలు ప్రయాణిస్తున్న రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కూడా నోటీసులు జారీ చేయాలని కోర్టు పేర్కొంది. అమికస్ క్యూరీగా నియమితులైన సీనియర్ న్యాయవాది నాద్‌కర్ణి మాట్లాడుతూ, ఈ సుమోటో కేసు పరిధిని దేశవ్యాప్త పరిధికి విస్తరించాలని కోరారు. మొదట ఈ కేసులో ఏం జరిగిందో ముందుగా మనం చూద్దామని జస్టిస్ మహేశ్వరి స్పందించారు.

## గోదావరి పుష్కరాల నిర్వహణకు కమిటీ



**అమరావతి, పతాకం న్యూస్:** గోదావరి పుష్కరాలు (2027) కోసం కార్యదర్శుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 11 శాఖల కార్యదర్శులతో ఈ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవాదాయ, జలవనరుల, హెూమ్, పురపాలక, రెవెన్యూ, పర్యాటక, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, పంచాయతీ రాజ్, ఇంధన, ఆర్థికశాఖ కార్యదర్శులు ఈ కమిటీలో ఉంటారని వెల్లడించింది. మంత్రుల బృందం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, రాబోయే గోదావరి పుష్కరాలు సజావుగా, సమర్ధవంతంగా నిర్వహించడానికి వీరు విధానాలు, వ్యూహాలు రూపొందిస్తారని తెలిపారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్‌ను గోదావరి పుష్కరాలకు ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సిఎస్ విజయానంద్ ఉత్తర్వులిచ్చారు.

## 9/77 అసైన్డ్ చట్టాని సవరించడం తగదు




**విజయనగరం, పతాకం న్యూస్:** పెత్తందారులకు అనుకూలంగా మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విమర్శించింది. దళితులు, బలహీనవర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దొడ్డిదారిన 99 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికే ఈ సవరణ అని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆక్రమణకు గురైన 13 లక్షల అసైన్డ్ భూములను 99 ఏళ్లపాటు పెద్దలకు కట్టబెట్టేందుకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోలు చేయొద్దని, రిజిస్ట్రేషన్ కూడా చేయకూడదని టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్రీ హెూల్డ్‌పై నిషేధాన్ని విధించిందన్నారు. ఇప్పుడు దీనిని ఎత్తివేస్తూ ఆక్రమణదారులకే భూములు కట్టబెట్టేందుకు పూనుకుందని ఆగ్రహించారు. దీనివల్ల లక్షలాది దళిత, బలహీన వర్గాల కుటుంబాలు భూములు కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# సుగమన రహదారుల అభివృద్ధికి విశేష కృషి



**కోనసీమ, పతాకం న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సుగమన ప్రయాణం కోసం రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మండలంలోని నర్సిపూడి వద్ద రాష్ట్ర రహదారి అభివృద్ధి నిధులు రూ. 3.85 కోట్లతో నూతనంగా నిర్మించనున్న నర్సిపూడి %-% వెదురుమూడి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే రాష్ట్ర రహదారి అభివృద్ధి నిధులు రూ. 2.75 కోట్లతో చేపట్టనున్న జొన్నాడ %-% మండపేట రహదారి మరమ్మత్తు పనులను కొత్తూరు సెంటర్ లో ఆయన యంత్రాంగంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి పాలన అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. అలాగే కొన్నింటికి నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతి రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ మండలంలో రూ. 6.60 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ వి.సూర్యనారాయణ, ఏఈ వెంకటరమణ, ఎంపీడీవో ఏ.రాజు, తహసిల్దార్ ప్రకాష్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, సొసైటీ చైర్మన్ రాయుడు బాబ్జి, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, మాజీ ఏఎంసీ చైర్మన్ దునే స్వామి నాయుడు, ఈదల నల్ల బాబు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షంతో పూల రైతు కుదేలు



**కర్నూలు, పతాకం న్యూస్:** మొంథా తుఫానుతోపా టు వీడకుండా పడిన వర్షాలతో పూలతోటల్లో నీళ్లు నిలబడి తెగుళ్లు సోకాయి. దీంతో పూల చెట్లు కొన్ని కుంచించుకుపోగా, మరికొన్ని కుళ్లిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని చాగలమర్రి, శెట్టి వీడు గొడిగేనూరు, చింతలచెరువు, కొత్తపల్లి గ్రామాల్లో సుమారు 150 ఎకరాల్లో పూలతోటలు సాగుచేస్తా రు. ఈ ప్రాంతాల్లో పూల సాగుతో కొందరు రైతులు, వాటి విక్ర యాలతో మరికొందరు జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో సాగు చేసిన మల్లె, సంపంగి, కాగడాలు, కనకాంబరాల తోటలు ఎడతెరిపి లేని వానలతో కుచించుకు పోయాయి. 35 శాతం దిగుబ డి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ఉద్యానవనశాఖ అధికారులు ఇటువైపు కన్నె త్తి కూడా చూడలేదని రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ సీజన్లో చాగలమర్రి లో ఉన్న పూలమార్కెట్లు నిత్యం కళకళలాడేవి. ప్రస్తుతం రైతులు పూలు తీసుకురాకపోవడంతో క ళావిహీనంగాతయారయ్యాయి.

## కారు రిపేరు చేస్తుండగా.. మెకానిక్ మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** కోమర్తి జంక్షన్ జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై ఓ కారు మొరా యించింది. దీనిని ఓ మెకా నిక్ బాగు చేస్తుండగా.. వెను క నుంచి వచ్చిన మరో కారు బలం గా ఢీకొంది. ఈ ఘటనలో ఆ మె కానిక్ మృతి చెం దగా.. మరో ము గ్గురు తీవ్రంగా గా యపడ్డారు. స్థాని కులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఉదయం విశాఖ నుంచి టెక్కలి వైపు వెళ్తున్న ఓ కారు కోమర్తి ఫ్లైఓవర్ పైకి వచ్చేసరికి ఇంజన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. కారును రిపేరు చేసేందుకు శ్రీకాకుళం నగర సమీపాన పెద్దపాడుకు చెందిన మెకానిక్ కోరాడ వెంకటరావు (25)ను సంప్రదించగా బాగు చేసేందుకు ఒప్పుకున్నాడు. దీంతో మొరాయించిన కారులో ఉన్నవారంతా వేరొక వాహనంలో స్వస్తలాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో వెంకటరావు సాయంత్రం 4 గంటలు సమయంలో తన ద్విచక్రవాహనంపై సహాయకుడు శామ్యూల్‌తో కలిసి కోమర్తి ఫ్లైఓవర్ వద్దకు చేరుకుని మొరాయించిన కారును పరిశీలిస్తున్నాడు. ఇదే సమయంలో శ్రీకాకుళం నుంచి సంతబొమ్మాళి మండలం పాలతలగాం గ్రామానికి వెళ్తున్న మరొక కారు అతివేగంగా వచ్చి మొరాయించి ఉన్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారును పరిశీలిస్తున్న మెకానిక్ వెంకటరావు అక్కడికక్కడే మృతిచెందగా.. సహాయకుడు శామ్యూల్‌తోపాటు ఢీకొట్టిన కారులో ఉన్న ఎ.సంతోష్, సుశీల తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి కారులో చిక్కుకున్నవారికి బయటకు తీసి గాయపడినవారిని హైవే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం శ్రీకాకుళం తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ దుర్గాప్రసాద్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాగా వెంకటరావుకి



తండ్రి అప్పలసూరి, తల్లి మహాలక్ష్మి, సోదరి వెంకటలక్ష్మి ఉన్నారు. కుటుంబాన్ని పోషించే ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో వారంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

# ‘నానబెట్టిన మెంతులు’ ఆరోగ్యానికి మంచిదేనా?

## అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే!



చూడ్డానికి చిన్నగా ఉన్నా, మెంతులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు. మెంతుల్లో ఎ, బి,సి, కె విటమిన్లతో పాటు ఫైబర్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా మెంతులను నానబెట్టుకుని తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మెంతులను మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!

మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడతాయంటున్నారు నిపుణులు. వీటిలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తాయని చెబుతున్నారు. అంతేకాకుండా, ఆహారంలోని కార్బొహైడ్రేట్లు, గ్లూకోజ్?లను త్వరగా గ్రహించకుండా అడ్డుకుంటాయని పేర్కొంటున్నారు. మెంతుల్లో హైడ్రాక్సిస్?ల్యూసిన్ 4 అనే అమైనో ఆల్కనాయిక్ ఆమ్లం కూడా ఉంటుందని, ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచటంతో పాటు కణాలు ఇన్సులిన్?ను స్వీకరించేలా చేస్తుందని పేర్కొంటున్నారు. ప్రీడయాబెటిస్ ఉన్నవారు రోజుకు 10 గ్రాముల మెంతులు ఆహారంలో తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రతికూల ప్రభావాలు లేకుండా డయాబెటిస్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని, ఇన్సులిన్ నిరోధకత తగ్గడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుందని అధ్యయనం పేర్కొంది.

బీపీ, షుగర్ లేకున్నా మూత్రపిండాల వ్యాధి - షాకింగ్ ఫలితాలు వెల్లడించిన ‘లాన్సెట్’ నివేదిక!

మెంతుల్లో ఉండే పీచు పదార్థం పొట్ట ఆరోగ్యానికి మేలు చేసే బ్యాక్టీరియా పెరగడానికి సాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుందంటున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన మెంతులు తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని తెలియ జేస్తున్నారు.

బరువు తగ్గాలనుకునేవారు మెంతుల్ని ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలోని ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగిస్తుందంటున్నారు. దీంతో అదనపు కెలోరీలు తీసుకునే అవకాశం ఉండదని చెబుతున్నారు. ఈ క్రమంలో మెంతి పొడిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఆకలి తగ్గి, బరువు నియంత్రణలో ఉంటుందని వివరిస్తున్నారు.

మెంతుల్లో ఉండే ప్రొటీన్, పీచు, మెగ్నీషియం సమ్మేళనం కండబలానికి ఎంతగానో సహకరిస్తుందంటున్నారు నిపుణులు. వ్యాయామం చేసిన తర్వాత అలసి, గాయపడిన కండరాలు రిలాక్స్ అవ్వాలన్నా, గాయాల నుంచి తిరిగి వేగంగా కోలుకోవాలన్నా మెంతులు ఎంతగానో సహకరిస్తాయని అధ్యయనం పేర్కొంది.

మెంతులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనం పేర్కొంది. ఇందులోని ఫ్లేవనాయిడ్లు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

పాలిచ్చే తల్లులకు మెంతులు ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. వీరు మెంతులతో చేసిన టీని తాగడం వల్ల పిల్లలకు పాలు సమృద్ధిగా అందుతాయని చెబుతున్నారు. అంతేకాకుండా, చిన్నారులు బరువు కూడా తగినంతగా ఉండి, ఆరోగ్యంగా ఎదుగుతారని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో గర్భధారణ సమయంలో ఆహారంలో లభించే దానికంటే ఎక్కువ మొత్తంలో మెంతులు వాడటం సురక్షితం కాదని %చీ×ూ% అధ్యయనం పేర్కొంది. మెంతులు ఆరోగ్యానికి మంచివైనా, డయాబెటిస్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా గర్భిణులు వైద్య నిపుణులను సంప్రదించిన తర్వాతే సరైన మోతాదులో తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# వారంలో ఎన్నిసార్లు తలస్నానం చేయాలి?



మీ ముఖ తేజస్సుతో పాటు హెయిర్ స్టైల్ కూడా ఆకట్టుకునేలా ఉండాలి. అందుకే చాలా మంది ఆడ, మగ అనే తేడా లేకుండా జుట్టు సంరక్షణపై శ్రద్ధ పెడతారు. ఇందుకోసం మార్కెట్‌లో దొరికే రకరకాల ఉత్పత్తులు.. మరెన్నో రకాల టిప్స్?తో పాటు వివిధ రకాల పద్ధతులను ఫాలో అవుతుంటారు. అయితే జుట్టు సంరక్షణకు తలస్నానం అనేది చాలా కీలకం. కాగా, ఈ తలస్నానం విషయంలో చాలా మందికి.. ఎప్పడెప్పుడు హెడ్ బాత్ చేయాలి? రోజూ చేయొచ్చా? లేదా వారంలో ఎన్ని సార్లు చేయాలి? అనే సందేహాలు వస్తుంటాయి. మీ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ కథనం చదవాల్సిందే..

నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వారంలో తలస్నానం ఎన్నిసార్లు చేయాలి అనేది అందరికి ఒకేలా ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. అది వారి వ్యక్తిగత అవసరాలు, జీవన శైలి, జుట్టు రకంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. అమెరికన్ అకాడమీ ఆఫ్ డెర్మటాలజీ ప్రకారం.. తల మీద ఉన్న స్కిన్ ఉత్పత్తి చేసే నూనె మొత్తాన్ని బట్టి తలస్నానం చేసే ఫ్రీక్వెన్సీని నిర్ణయించుకోవాలి. జుట్టు జిడ్డుగా ఉంటే, ప్రతిరోజూ వాష్ చేసుకోవడం మంచిది. అలా చేయడం ద్వారా వెంట్రుకలు క్లీన్‌గా ఉంటాయి. ఇకపోతే పొడి జుట్టు, సున్నితమైన తల చర్మం ఉన్న ఉన్నవారు హెయిర్ వాష్‌ల మధ్య కొన్ని రోజుల విరామం తీసుకోవడం ఉత్తమం. నిపుణుల ప్రకారం జుట్టు రకం ఆధారంగా ఎవరెవరు ఎన్ని రోజులకు ఒకసారి తలస్నానం చేయాలో ఇప్పుడు చూద్దాం..

జిడ్డు జుట్టు : కొంతమందికి తల ఎప్పుడూ జిడ్డుగా ఉంటుంది. దీంతో జుట్టు నేచురల్‌గా కనిపించడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారు. కాబట్టి అలాంటివారు తలలోని అదనపు ఆయిల్, జిడ్డును వదిలించుకోవాలంటే, తరచుగా హెడ్ బాత్ చేయాలి. అవసరమైతే రోజూ తల స్నానం చేయడం ఉత్తమం.

కలర్ ట్రీటెడ్ జుట్టు : చాలా మందికి మారిన ఆహారశైలి కారణంగా వైట్ హెయిర్ వస్తోంది. దీంతో ఆ సమస్య నుంచి బయటపడడానికి జుట్టుకు రంగు వేస్తుంటారు. అలాంటి వారు వెంట్రుకల ఆరోగ్యంతో పాటు వాటి రంగుపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి తరచుగా హెయిర్ వాష్ చేస్తే, రంగు త్వరగా ఫేడ్ అవుతుంది. అందుకే వీరు కొన్ని రోజులకు ఒకసారి మాత్రమే తలస్నానం చేయడం బెటర్.

పొడి జుట్టు : చాలా మందికి హెయిర్ పొడిగా ఉంటుంది. ఇలాంటి వారు తరచుగా తలస్నానం చేయకూడదు. అలా చేస్తే తలలోని సహజ నూనెలు తగ్గిపోయి.. వెంట్రుకలు మరింత పొడిగా మారుతాయి. జుట్టు రాలే సమస్యకు కూడా దారితీయవచ్చు. కాబట్టి మీ ప్రాధాన్యత, జుట్టు అవసరాలను బట్టి కొన్ని రోజులకు లేదా వారానికి ఒకసారి తలస్నానం చేయడం మంచిది.

కాంబినేషన్ జుట్టు : కొందరికి హెయిర్ అడుగు భాగం జిడ్డుగా, చివర్లు పొడిగా ఉంటాయి. ఇలాంటి జుట్టు ఉన్నవారు బ్యాలెన్స్‌డ్‌గా వ్యవహరించాలి. ముఖ్యంగా తల చర్మం మూలాలను శుభ్రపరచడంపై దృష్టి సారిస్తూ, ప్రతి రెండు మూడు రోజు లకు ఒకసారి హెయిర్ వాష్ చేయాలి. ఇలా చేస్తే.. ఆయిల్ కంట్రోల్ అవ్వడంతో పాటు జుట్టు చివర్లు ఎక్కువగా పొడిబారకుండా చూసుకోవచ్చు.

సోరియాసిస్, చుండ్రు వంటి సమస్యలతో బాధపడేవారు డెర్మటాలజిస్ట్‌లను సంప్రదించడం మంచిది. అలాగే వారు సూచించిన ప్రత్యేక షాంపూలతో తలస్నానం చేయడం బెటర్. ఎందుకంటే వారు సూచించిన ప్రొడక్ట్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు.. కొన్ని రకాల స్కాల్ప్ ప్రాబ్లమ్స్‌కు చెక్ పెడతాయి.

# బీమా రంగంపై కార్పొరేట్ పడగ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్.ఐ.సి) ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యున్నత పది బీమా కంపెనీలలో మూడవ స్థానంలో ఉంది. భారతదేశంలోని 23 ఇన్సూరెన్స్ కంపెనీల పోటీ మధ్య నంబర్ వన్‌గా కొనసాగుతున్నది. దీనికి ప్రధాన కారణం కంపెనీకి రాయబారులుగా పనిచేస్తున్న 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు. వారు తమ పాలసీ అమ్మకాలు, సేవల ద్వారా పాలసీదారుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారు. దీనివల్లనే ఎల్ఐసి ఈ స్థాయికి ఎదిగింది.

కేంద్ర ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికల నుండి దేశంలోని అభివృద్ధి పనులు, భారీ నిర్మాణాలు, రాష్ట్ర ప్రభుత్వ-స్థానిక సంస్థలు చేపట్టే ప్రజాప్రయోజన ప్రాజెక్టుల కోసం సుమారు రూ.39 లక్షల కోట్ల స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను ప్రజల సంక్షేమం కోసం ఎల్ఐసి అందించింది. ప్రస్తుతం ఎల్ఐసి లైఫ్ ఫండ్ రూ.47.84 లక్షల కోట్లు. వివిధ సంస్థలలో ఎల్ఐసి పెట్టుబడుల విలువ రూ.54.52 లక్షల కోట్లు. అదేవిధంగా 2025 మార్చి నాటికి రూ.57 లక్షల కోట్ల ఆస్తులను ఎల్ఐసి కలిగి ఉన్నది. గత 68 సంవత్సరాలుగా దేశ ప్రజల సహకారంతో ఈ భారీ మొత్తాన్ని సేకరించగలిగింది.

నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ బీమా సంస్థలను అస్థిరపరచి, ఇన్సూరెన్స్ మార్కెట్‌ను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే కార్యక్రమం జరుగుతున్నది. ప్రజా ప్రయోజనాల కోసం అని చెప్పి 1994లో ఆర్.యన్.మల్హోత్రా కమిటీని, 2009లో డి.స్వరూప్ కమిటీని నియమించారు. ఈ రెండు కమిటీలు కూడా పాలసీదారులు, ఏజెంట్లు, ఎల్ఐసి సంస్థకు నష్టం కలిగించే అనేక సిఫార్సులు చేసి పరోక్షంగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు తోడ్పడే పని చేశాయి. యుపిఎ 1, యుపిఎ 2 ప్రభుత్వాల సమయంలో వామపక్ష పార్లమెంటు సభ్యుల సహకారంతో వీటిని అమలు కాకుండా ఎల్ఐసి ఎఒఐ మిగతా యూనియన్లను కలుపుకొని పోరాటం చేసి నిలుపుదల చేయించ గలిగింది. కానీ 2014లో మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సిఫార్సులను వేగంగా అమలు చేశారు. ఫలితంగా ఇన్సూరెన్స్ మార్కెట్లో ప్రైవేట్ కంపెనీలో ఆధిపత్యం క్రమేణా పెరుగుతున్నది.

ఈ రెండు కమిటీల సిఫార్సుల మేరకు అమలు చేసిన విధానాల వల్ల 2022లో ఐపీఓ ద్వారా 3.5 శాతం ఎల్ఐసి షేర్లను విక్రయించి రూ.20,557 కోట్లు కేంద్ర ప్రభుత్వం పొందింది. అంతేగాక ఈ సంవత్సరం 10 శాతం షేర్లను, 2030 నాటికి 25 శాతం షేర్లను విక్రయించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. దీనివల్ల ఎల్ఐసికి రావాల్సిన ఆరు లక్షల కోట్ల ప్రీమియాన్ని ఇప్పటి వరకు కోల్పోయింది. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే ప్రమాదం ఉంది. అదేవిధంగా గతంలో ప్రభుత్వ పథకాలలో పెట్టుబడి పెట్టి తద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజలకు చెల్లించే అవకాశం ఇప్పుడు లేకుండా పోయింది.

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని ఐ.ఆర్.డి.ఎ.ఐ సూచనల మేరకు 2024 అక్టోబర్ నుండి ఇన్సూరెన్స్ పాలసీలలో అనేక కొత్త మార్పులు వచ్చాయి. ఒకవైపు పాలసీ సులభంగా రద్దు చేసుకునే అవకాశం పాలసీదారుడికి ఇచ్చి, మరోవైపు పాలసీ రద్దయితే ఆ పాలసీపై ఏజెంట్ ఆపాటికే పొందిన కమిషన్‌ను తిరిగి వెనక్కి తీసుకుంటామని చెప్పడం ప్రభుత్వం అసలు ఉద్దేశాన్ని స్పష్టం చేస్తుంది. పాలసీదారులకు ప్రీమియం రేటు పెంచడంతోపాటు పాలసీ లోన్లపై 8 శాతం నుండి 10 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. మరోవైపు ఏజెంట్లకు కొత్త సౌకర్యాలు కల్పించకపోగా ఉన్న వాటిని తొలగించే ప్రయత్నం చేస్తుంది. వీటితోపాటు ఆన్‌లైన్లో పాలసీలు విక్రయించడం, హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఉన్నట్లుగా పాలసీ పోర్టబిలిటీ జీవిత బీమాలో కూడా ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇది ఎల్ఐసి సంస్థకు పెద్ద ఎదురు దెబ్బ. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు పెద్ద వరంగా మారుతుంది.

ఈ విధానాల వల్ల ఎల్ఐసి సంస్థకు, పాలసీదారులకు, ఎల్ఐసి ఏజెంట్లకు అందరికీ నష్టమని ప్రభుత్వానికి తెలిసే వాటిని ప్రోత్సహిస్తున్నది. కాబట్టి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలంటే గతం కంటే మరింత ఎక్కువ సంఘటితంగా పోరాడాలి. ఈ పోరాటంలో ఉద్యోగులను, పాలసీదారులను, భావ సారూప్యం కలిగిన వ్యక్తులను, సంస్థలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను నిర్వహించాలి.

# ఆర్థిక అసమానతలు తీవ్రతరం

## పాతికేళ్లలో 2,655 రెట్లు పెరిగిన కుబేరుల సంపద



**జోహన్స్‌బర్గ్ :** ఇండియా దేశంలోని 40 శాతం సంపద జనాభాలో ఒక్క శాతంగా వున్న కుబేరుల దగ్గర పోగైంది. గత 25 (2000-2024 మధ్య) సంవత్సరాల్లో సృష్టించిన దేశ సంపదలో 62 శాతం సంపదను వీరు స్వాధీనం చేసుకున్నారని జి 20 తాజా నివేదిక తెలిపింది. ఈ నెల 22, 23 తేదీలలో దక్షిణాఫ్రికా రాజధాని జోహన్స్‌బర్గ్‌లో నిర్వహించనున్న జి 20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఈ నివేదిక రూపొందించారు. ఈ సమావేశాలకు హాజరుకానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కాలంలో అట్టడుగున్న వున్న 50 శాతం జనాభా సంపదతో పోలిస్తే ఒక్క శాతంగా వున్న కుబేరుల సంపద 2,655 రెట్లు పెరిగిందని ఈ నివేదిక ప్రకటించింది. దేశంలో 25 సంవత్సరాల క్రితం తొమ్మిది మంది బిలీయనీర్లుండగా ప్రస్తుతం 350కి పెరిగారు. ఈ ధోరణి ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని ఈ నివేదిక రూపొందించిన నిపుణులు ప్రకటించారు. అర్థశాస్త్ర నోబెల్ బహుమతి గ్రహిత ప్రొఫెసర్ జోసెఫ్ ఇ. స్టిగ్లిట్జ్, డాక్టర్ అడ్రియానా అబ్దేనూర్ (బ్రెజిల్), విన్నీ బ్యానిమా (ఉగాండా), ప్రొఫెసర్ జయతి ఘోష్ (భారత్), ప్రొఫెసర్ ఇమ్రాన్ వలోడియా, మరియు డాక్టర్ వాంగా జెంబే-మ్యాబిలే (దక్షిణాఫ్రికా) బృందం పెరుగుతున్న ఆర్థిక అసమాతనలను, వాటికి మూలమైన కారణాలను విశ్లేషించింది.తీవ్రతరమవుతున్న ఆర్థిక అసమానతలు.. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తీవ్ర దుష్ప్రభావాలను కలిగిస్తున్నాయని వీటని నివారించడం నేడు ప్రపంచం ముందు వున్న అతిపెద్ద సమస్య అని స్టిగ్లిట్జ్ స్పష్టం చేశారు. ప్రపంచంలో 90 శాతం జనాభా నివసిస్తున్న 83 దేశాల్లో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయికి చేరాయి. గత ఇరవై సంవత్సరాల్లో అనేక దేశాల్లో ప్రైవేట్ సంపద భారీగా పెరుగుతుంటే, సంపన్న దేశాలతో సహా ఆనేక దేశాల ప్రభుత్వాలు మాత్రం అప్పుల ఊబిలో కూరుకపోతున్నాయని ఈ నివేదిక తెలిపింది. 1980 నాటి ధరల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సంపద 48 ట్రిలియన్ డాలర్లు వుంటే 2024 నాటికి 50 ట్రిలయన్ డాలర్లకు మాత్రమే పెరిగిందని, ఇదే కాలంలో ప్రైవేట్ సంపద 80 ట్రిలియన్‌ల నుండి 500 ట్రిలియన్లకు పెరిగిందని ఈ నివేదిక గణాంకాలతో ప్రకటించింది.




## దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు

# టీమిండియా సిద్ధమేనా?



దక్షిణాఫ్రికా జట్టు ప్రస్తుతం భారత్లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా టీమ్ ఇండియా , సఫారీలతో రెండు టెస్టు, మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్లు ఆడనుంది. నవంబర్ 14 నుంచి కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా మొదటి టెస్ట్ మ్యాచ్.. జరగనుంది. శుభ్మన్ గిల్ ( భారత జట్టు టెస్ట్ పగ్గాలు చేజిక్కించుకున్న తర్వాత స్వదేశంలో ఇది రెండో సిరీస్. మొదటి సిరీస్లో భారత్, వెస్టిండీస్ ను 2-0తో ఓడించి విజేతగా నిలిచింది. అయితే ఇప్పుడు టీమిండియా ముందు పెద్ద సవాలే ఉంది! టెస్టుల్లో 'ఛాంపియన్ల'గా అవతరించిన దక్షిణాఫ్రికా జట్టుతో ప్రస్తుతం టీక్ఇండియా తలపడాల్సి ఉంది. బవుమా సారథ్యంలో సౌతాఫ్రికా జట్టు అద్భుతాలు చేస్తోంది. 27 సంవత్సరాల నిరీక్షణ తర్వాత తొలిసారి ఐసీసీ టైటిల్ నెగ్గింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆస్ట్రేలియాను మట్టి కరిపించి.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. బవుమా కెప్టెన్గా తాను ఆడిన మొదటి 10 టెస్టుల్లో 9 మ్యాచుల్లో దక్షిణాఫ్రికా జట్టుకు విజయాలు అందించాడు. వెస్టిండీస్ తో జరిగిన ఒక మ్యాచ్ మాత్రం వర్షం వల్ల డ్రాగా ముగిసింది. బవుమాకు ఉన్న ఈ ఘనమైన రికార్డ్ టీమిండియాను కాస్త ఇబ్బందికి గురిచేస్తోంది! భారత జట్టు స్వదేశంలో 2024లో న్యూజిలాండ్ చేతిలో 3-0 తేడాతో వైట్వాష్కు గురైంది. ఇటీవల వెస్టిండీస్తో గెలిచినా.. దక్షిణాఫ్రికాతో పోల్చుకుంటే అది చాలా బలహీన జట్టు. ఈ నేపథ్యంలో సఫారీలను తేలిగ్గా తీసుకోవడానికి లేదు. బెంగళూరు వేదికగా దక్షిణాఫ్రికా ఏ జట్టుతో ఇటీవల ముగిసిన రెండో అనధికార టెస్ట్ మ్యాచ్లో భారత్ ఏ జట్టు ఓటమి పాలైంది. భారత జట్టు నిర్దేశించిన 417 పరుగుల భారీ లక్ష్యాన్ని సఫారీలు 5 వికెట్లు కోల్పోయి అలవోకగా చేధించారు. ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయడంలో బౌలర్లు మహ్మద్ సిరాజ్ , ఆకాశ్ దీప్, ప్రసిద్ధ కృష్ణ, కుల్దీప్ యాదవ్ విఫలమయ్యారు. అలాగే టీమిండియా బ్యాటింగ్ లైనప్లో మూడో స్థానంలో ఎవరు ఆడతారనేది ఇంకా తేలలేదు. సాయిసుదర్శన్ ఫర్వాలేదనిపిస్తున్నా.. అతడు తన స్థానాన్ని సుస్థిరం చేసుకోలేదు. వెస్టిండీస్తో జరిగిన రెండో టెస్టో 87, 39 పరుగులు చేశాడు. అయితే దక్షిణాఫ్రికా బౌలర్లు మాత్రం సాయిసుదర్శను పరీక్ష పెట్టే అవకాశముంది. మరోవైపు ఫామ్లో ఉన్న ధ్రువ్జురేల్ను మూడో స్థానంలో ఆడించాలనే వాదనలూ వినిపిస్తున్నాయి.మరోవైపు ఇటీవలే టెస్ట్ కెప్టెన్సీ చేపట్టిన శుభ్మన్ గిల్ చిన్న చిన్న పొరపాట్లు చేస్తున్నాడు. ముఖ్యంగా బౌలర్ల రొటేషన్ విషయంలో తప్పులు చేస్తున్నాడు. ఈ విషయంలో టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా గిల్ను తప్పు బట్టాడు. 'బౌలర్ల రొటేషన్ విషయంలో గిల్ సరిగా వ్యవహరించడం లేదు. అతడు స్పిన్నర్లకు లాంగ్స్పెల్స్ వేసే అవకాశం ఇవ్వడం లేదు.

వెంటవెంటనే బౌలర్లను రొటేట్ చేస్తే వికెట్లు పడతాయనుకోవడం సరికాదు. టెస్ట్ మ్యాచ్ అలా వర్కౌట్ కాదు' అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ వేదికగా విశ్లేషించాడు. అయితే టీండియా బ్యాటింగ్ లైనప్ బలంగా ఉంది. కఠినమైన ఇంగ్లాండ్ పరిస్థితుల్లో జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహించిన గిల్లో.. స్వదేశంలోనూ సఫారీలతో పోటీపడే సత్తా ఉందని పలువురు క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు. అలాగే.. దక్షిణాఫ్రికా జట్టును మట్టి కరిపించి, సిరీసు కైవసం చేసుకోవాలని టీమ్ ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు. భారత బౌలర్లు సరైన సమయంలో కీలక వికెట్లు తీసుకుంటే.. ఇదేమంత పెద్ద కష్టం కాదని క్రికెట్ విశ్లేషకులూ అభిప్రాయపడుతున్నారు.

## ప్రపంచకప్ విజేతకు

# రిచా ఘోష్ అరుదైన గౌరవం



మహిళల వన్డే ప్రపంచకప్ లో భారత్ విశ్వ విజేతగా నిలిచింది. ఎన్నో దశాబ్దాల కల నిజం కావడంతో క్రికెట్ అభిమానులతో పాటు దేశ వ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో ఇండియాకు వన్డే ప్రపంచకప్ ను అందించిన హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని జట్టు సభ్యులపై ప్రశంసల వర్షం కురుస్తోంది. విజేతలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బహుమతులు, వివిధ పదవులు ఇచ్చి.. సత్కరించాయి. తాజాగా ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళా జట్టులో కీలక సభ్యురాలైనా రిచా ఘోష్‌కు అరుదైన గౌరవం దక్కింది. పశ్చిమ బెంగాల్‌లో రిచా ఘోష్ పేరిట క్రికెట్ స్టేడియం నిర్మితం కానుంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా ప్రకటించారు. రిచా ఘోష్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అనే విషయం మనకు తెలిసిందే. నిన్న(నవంబర్ 10న) రిచాకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బెంగాల్ సీఎం మమతా మాట్లాడుతూ.. ఓ స్టేడియం నిర్మించి.. దానికి రిచా పేరు పెడతామని వెల్లడించారు. రిచా జన్మస్థలమైన సిలిగురి పట్టణానికి క్రికెట్ మైదానాన్ని కేటాయిస్తూ.. దానికి రిచా ఘోష్ పేరుతో నామకరణం చేయనున్నట్లు బెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది. రిచా సన్మాన కార్యక్రమంలో బెంగాల్ క్రికెట్ దిగ్గజాలు సౌరవ్ గంగూలీ, ఝులన్ గోస్వామి పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి సీనియర్ ప్రపంచ కప్ గెలిచిన తొలి క్రికెటర్ గా రిచా చరిత్ర సృష్టించింది. ఫలితంగా ఆమెకు బెంగాల్ ప్రభుత్వం నుంచి భారీ నజరానాలు అందాయి. వరల్డ్ కప్ ఫైనల్లో సౌతాఫ్రికాపై రిచా 34 పరుగులు చేయగా... పరుగుకు రూ. లక్ష చొప్పున రూ. 34 లక్షల చెక్కును బెంగాల్ ప్రభుత్వం అందించింది. రిచాకు బంగ భూషణ్ బిరుదుతో పాటు రాష్ట్ర పోలీసు శాఖలో డీఎస్పీ ఉద్యోగాన్ని కేటాయించింది. గోల్డెన్ బ్యాట్, గోల్డెన్ బాల్‌తో పాటు విలువైన బంగారు గొలుసును బెంగాల్ ప్రభుత్వం బహుకరించింది. వరల్డ్ కప్ 2025లో రిచా 8




# రష్మిక కోసం గెస్ట్ గా రాబోతున్న విజయ్ దేవరకొండ?



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తాజాగా 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన నాటి నుంచి మంచి ఆదరణతో ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా మహిళా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతంగా దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం త్వరలో సక్సెస్ మీట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఇప్పుడు ఈ వేడుక చుట్టూ ఓ ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో జరగనున్న ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ హాజరుకానున్నారని గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఈ వార్త బయటకు రావడంతో, విజయ్–రష్మిక అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. ఈ వేదికపైనే వీరిద్దరూ తమ పెళ్లి తేదీని అధికారికంగా ప్రకటించి, అందరికీ గుడ్ న్యూస్ చెప్పబోతున్నారంటూ ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.

గత కొంతకాలంగా విజయ్, రష్మిక ప్రేమలో ఉన్నారనే వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, వీరికి రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని కథనాలు వచ్చాయి. అయితే ఈ విషయాలపై ఇద్దరూ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. కానీ, ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన రష్మిక, తాను విజయ్‌నే పెళ్లి చేసుకుంటాననే అర్థం వచ్చేలా ఓ చిన్న హింట్ ఇచ్చారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో నిమిషాల్లో వైరల్ అయ్యాయి.


ఇప్పుడు 'ది గర్ల్‌ఫ్రెండ్' సక్సెస్ మీట్‌కు విజయ్ హాజరవుతున్నారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలాన్నిస్తోంది. అయితే ఇది కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారమేనా? లేక ఇందులో నిజం ఉందా? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

# రిలీజ్‌కు ముందే సత్తా చాటుతున్న 'జన నాయగన్'



రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో స్టార్ హీరో విజయ్ ఏ మేరకు తన సత్తా చాటుతాడో లేదో తెలియదు కానీ అతని చివరి చిత్రంగా ప్రచారం జరుగుతున్న 'జన నాయగన్' బిజినెస్ విషయంలో మాత్రం విజయ్ తన మార్క్ ను చూపించాడు. పొంగల్ కానుకగా జనవరి 9న రాబోతున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ 'ది రాజా సాబ్' గట్టి పోటీనే ఇవ్వబోతోంది. అయినా... తమిళనాట మాత్రం విజయ్ తన ఇమేజ్ ను నిలబెట్టుకుంటూ భారీ బిజినెస్ కు శ్రీకారం చుట్టాడు. సినిమా రిలీజ్ కు ముందే టేబుల్ ప్రాఫిట్ లోకి వెళ్ళిపోయిందని, నిర్మాతలకు భారీ లాభాలు లభించబోతున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. చెన్నయ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం 'జన నాయగన్' బిజినెస్ ఇలా జరిగినట్టు తెలుస్తోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల్ని అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ ఏకంగా రూ. 110 కోట్లకు దక్కించుకుందని అంటున్నారు. అలానే ఫార్స్ ఫిలిమ్స్ సంస్థ ఓవర్సీస్ హక్కుల కోసం రూ. 75 కోట్లు చెల్లించిందని వినికిడి. ఇక తమిళనాట థియేట్రికల్ రైట్స్ ను రోమియో పిక్చర్స్ రూ. 100 కోట్లకు తీసుకుందని తెలిసింది. అల్లు అర్జున్ ను మల యాళీలు మల్లు అర్జున్ అని ప్రేమగా పిలుచుకుంటున్నట్టే విజయ్ నూ 'కేరళ కింగ్' అని పిలుస్తుంటారు. 'జననాయగన్' కేరళ రైట్స్ 15 కోట్లకు అమ్ముడయ్యాయట. ఇవన్నీ కలిపితే అక్కడి తేలికగా మూడు వందల కోట్లు వచ్చినట్టు. ఇక తెలుగు రాష్ట్రాలలోనూ విజయ్ కు ఇప్పుడిప్పుడే మార్కెట్ పెరుగుతూ వస్తోంది. దాంతో ఇక్కడ కూడా మంచి మొత్తమే వచ్చే ఆస్కారం ఉంది. ఇది కాకుండా కర్ణాటక, నార్త్ ఇండియా థియేట్రికల్ రైట్స్, అలాగే శాటిలైట్ రైట్స్ ఇంకా అమ్మాల్సి ఉంది. ఇవన్నీ కలిపితే, ఖచ్చితంగా ఓ వంద కోట్లకు తక్కువ ఉండవని అంటున్నారు. ఆ రకంగా విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' విడుదలకు ముందే రూ. 400 కోట్ల బిజినెస్ చేసినట్టు. అయితే పొంగల్ బరిలో పలు చిత్రాలు వస్తున్న నేపథ్యంలో విజయ్ మూవీ 'జన నాయగన్' ఏ స్థాయిలో కలెక్షన్స్ వసూలు చేస్తుందనేది చూడాలి.

# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' గ్లింప్స్ విడుదల



కథానాయకుడు రవితేజ నటిస్తున్న కొత్త సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఈ సినిమా నుంచి గ్లింప్స్‌ను నిర్మాతలు విడుదల చేశారు. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ లాంటి సినిమాలతో ఆకట్టుకున్న కిశోర్ తిరుమల ఈ చిత్రానికి దర్శకుడు. గ్లింప్స్ కామెడీగా సాగింది. రామ సత్య నారాయణ (రవితేజ)ని అతడి జీవితంలోని ఇద్దరు ఆడోళ్లు రెండు ప్రశ్నలు అడుగుతారు. ఇంతకీ ఆ ప్రశ్నలేంటి? వాటికి ఎవరూ ఎందుకు సమాధానం చెప్పలేక పోయారనేదే స్టోరీలా అనిపిస్తుంది. 'నా జీవితంలోని ఇద్దరు ఆడవాళ్లు రెండు ప్రశ్నలు అడిగారు.. సమాధానం కోసం చాలా ప్రయత్నించారు. గూగుల్, చాట్ జీపీటీ, జెమినీ, ఏఐ.. ఇలా అన్నింటినీ అడిగారు. బహుశా వాటికి పెళ్లి కాకపోవడం వల్ల ఆన్సర్ చెప్పలేకపోయాయేమో' అని రవితేజ చెప్పిన డైలాగులు ఫన్నీగా ఉన్నాయి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథానాయికలు. భీమ్స్ సంగీతం. వచ్చే సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది.




Edited, Printed, Published & Owned by LEKKALA SREENU and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at Guddapuvalasa Ramani, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082